క్లుప్తంగా

రేషన్ డీలర్ల సంక్షేమ భవన నిర్మాణానికి శంకుస్థాపన

భువనగిరి : పట్టణంలో నిర్మిస్తున్న భువనగిరి నియోజకవర్గ రేషన్ డీలర్ల సంక్షేమ భవన నిర్మాణానికి స్పిపల్ చైర్మన్ ఆంజనేయులు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ తహసీల్దార్ కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పట్టణ కమిటీఅధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు కందుల శంకర్, సంఘం జిల్లా అధ్యక్షుడు ఎలగల రాజయ్య, మండల అధ్యక్షుడు గంగాదేవి మహేష్, భువనగిరి నియోజకవర్గ అధ్యక్షుడు మన్నె యాదగిరి, దర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

విజిలెన్స్ మానిటరింగ్ సెల్ డైరెక్టర్‌కు పరామర్శ

ఆత్మకూరు(ఎం) : మండలంలోని పల్లెపహాడ్ గ్రామానికి చెందిన జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ సెల్ డైరెక్టర్ కాలె మల్లేశానికి ఇటీవల రాయిగిరి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో చికిత్స పొందుతూ విశ్రాంతి తీసుకుంటున్నారు. తీవ్రంగా గాయపడిన కాలె మల్లేశంను ప్రభుత్వ విప్ గొంగిడి సునితామహేందర్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ఆదివారం పోన్‌ద్వార పరామర్శిచారు. పరామర్శించిన వారిలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, రైతు సమితి మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, జిల్లా నాయకులు ఉప్పలయ్య యాదవ్, భాను, శంకరయ్య ఉన్నారు.

గద్దర్ సంస్మరణ సభను జయప్రదం చేయాలి

రామన్నపేట : ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 4న నిర్వహించనున్న తలపెట్టిన గద్దర్ సంస్మరణ సభను జయప్రదం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు నకిరేకంటి సురేష్, గంటెపాక శ్రీకృష్ణ తెలిపారు. ఆదివారం సంస్మరణసభ జయప్రదం కోసం రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో నరేష్, గంటెపాక భిక్షం, భిక్షం, సాయి, పోశయ్య, మహేష్, శాంతి పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం

బీబీనగర్ : మండల కేంద్ర పరిధిలోని రంగాపురం గ్రామ పరిధిలో నిర్మించనున్న పోచమ్మ గుడి నిర్మాణానికి బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు గోళి పింగళ్‌రెడ్డి ఆదివారం రూ.లక్షను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోయిన్, నర్సింహారెడ్డి, ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.

దేవతామూర్తులకు అలంకరణ

భువనగిరి : మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ పరిధిలోని రమణేశ్వర్యంలో ఆదివారం శ్రావణ మాసాన్ని పురస్కరించుకోని దశ మహా విద్యా దేవతా మూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా సిద్దగురు రమణానంద మహర్షి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేథ్యాన్ని సమర్పించారు. అనంతరం దశ విద్యా దేవతల 121మంత్రాలతో గ్రంథాన్ని రూపొందించి భక్తులకు అందజేశారు. అంతకు ముందు భక్తులు దశ మహా విద్యా దేవతా మూర్తులను దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.

సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం

భువనగిరిటౌన్ : మినీ అంగన్‌వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాలను మార్చాలని తీసుకున్న నిర్ణయాన్ని హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం భువనగిరి పట్టణంలోని వినాయక చౌరస్తా వద్ద మినీ అంగన్‌వాడీ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు.

పీవీ శ్యాంసుందర్‌రావు జన్మదినం

భువనగిరి : బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు జన్మదిన వేడుకలను ఆదివారం ఆ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాయగిరిలోని సహృదయ అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీచేసి అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఉమాశంకర్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింగ్‌రావు, ఉపాధ్యక్షుడు మహేందర్ గుప్తా, మున్సిపల్ ఫ్లోలీడర్ దశరథ, ఉపేందర్, రత్నపురం బలరాం, నర్సింహ్మాచారి ఉన్నారు.

అల్పాహారం అందివ్వాలి

భూదాన్‌పోచంపల్లి : ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం అందించాలని బాలల హక్కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గుండు కిష్టయ్య, ప్రధానకార్యదర్శి ఇంజమూరి రఘునందన్ డిమాండ్ చేశారు. తమిళనాడు రాష్ట్రంలో అమలవుతున్న విధానాన్ని మన రాష్ట్రంలో కూడ అమలు చేయాలని అన్నారు.

సరుకుల పంపిణీ

రాజాపేట : అఖండ భారత యూత్ ఆర్గనైజేషన ఆధ్వర్యంలో మండలంలోని బొందుగుల గ్రామంలో ఆదివారం 20 నిరుపేదలకు నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలమణి యాదగిరిగౌడ్, నాయకులు బాలబ్రహ్మాచారి ఉన్నారు.

ఊరూరా బోనాల పండుగ

భువనగిరి : పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో ఆదివారం ఘనంగా బోనాల పండుగను జరుపుకున్నారు. ఇందులో భాగంగా పట్టణంలోని రాంనగర్, పోచమ్మవాడకు చెందిన స్థానికులు ఉదయం నుంచి సాయంత్రం వరకు స్థానిక నల్లపోచమ్మ తల్లికి అలంకరించిన బోనాలతో శివసత్తుల ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని రేవనపల్లిలో కురుమసంఘం ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ కామరాతి బీరప్పస్వామి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. డప్పు వాయిద్యాలతో మహిళలు బోనాలను నెత్తిన ఎత్తుకొని ప్రదర్శనగా వచ్చి స్వామివారికి బోనాన్ని నైవేథ్యం గా సమర్పించారు. పట్టణకేంద్రంలోని పద్మానగర్‌లో శ్రీ పోచమ్మదేవి బోనాల పండుగను నిర్వహించారు. సల్లోనిగూడెం, మెహర్‌నగర్ లలో ముత్యాలమ్మ దేవి బోనాల పండుగను నిర్వహించారు.

ఘనంగా బోనాలు

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఆదివారం ఘనంగా బోనాల పండుగను ప్రజలు నిర్వహించారు. బోనాలను భక్తి శ్రద్ధలతో ప్రదర్శనగా తీసుకెళ్లి ఉన్న ముత్యాలమ్మ తల్లి దేవాయంలో, అంగడిబజార్‌లోని చిన్న ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో బోనాలు సమర్పించారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించి నైవేథ్యం సమర్పించారు. మున్సిపాలిటీ పరిధిలోని జామచెట్లబావి, కొండాపురం గ్రామాల్లో ప్రజలు బోనాల పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.

బీబీనగర్ : మండలంలోని కొండమడుగు, గూడూరు, రహీమ్‌ఖాన్‌గూడెం, రాఘవాపురం తదితర గ్రామాల్లో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవార్లకు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

బొమ్మలరామారం: మండలంలోని మేడిపల్లి గ్రామంలో ఆదివారం బోనాల పండుగ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మహిళలు బోనాలను ఊరేగింపుగా తీసుకువచ్చి గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

రామన్నపేట : శ్రావణమాసాన్ని పురస్కరించుకొని మండలంలోని పలు గ్రామాల్లో ముత్యాలమ్మ, మారెమ్మ, పాపమ్మ, ఎల్లమ్మ తదితర గ్రామదేవతల బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. పసుపు, కుంకుమలతో అలంకరించిన బోనాలను దప్పుచప్పుళ్లతో ఊరేగింపుగా తీసుకువెళ్లి అమ్మవార్లకు నైవేథ్యంగా సమర్పించారు.



బొమ్మలరామారం : బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్తున్న మహిళలు



భూదాన్‌పోచంపల్లి : రేవనపల్లిలో బోనాలను ఎత్తుకొని వస్తున్న మహిళలు



రామన్నపేట : శోభనాద్రిపురంలో..



భువనగిరి : పోచమ్మ దేవాలయం వద్ద బోనాలతో మహిళలు



మోత్కూరులో..



బీబీనగర్ : రాఘవాపుంలో బోనాలతో వెళ్తున్న మహిళలు

ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న వీరేషం

ఆలేరురూరల్ : ఆలేరు మండల కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని అఖిలపక్షం మాజీ కన్వీనర్ పస్నూనూరి వీరేషం డిమాండ్ చేశారు. ఆదివారం ఆలేరు పట్టణ కేంద్రంలోని విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా మాట్లాడారు. అధికార వికేంద్రీకరణ ద్వారా ప్రజల వద్దకు పాలనను తీసుకెళ్లి వెనకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఎమ్మెల్యే ఆలేరు కేంద్రానికి రెవెన్యూ డివిజన్ ప్రకటిస్తానని వీడియా సమావేశంలో చెప్పి రెండేళ్ల కావొస్తున్నా రెవెన్యూ డివిజన్ ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. డివిజన్ ఏర్పాటు చేసేంతవరకు దశలవారీగా ఉద్యమాన్ని ఉదృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీ సలీం, సముద్రా సత్యం, శ్రీదర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

టైలరింగ్ ఉచిత శిక్షణ కేంద్రం ప్రారంభం

మోటకొండూర్ : మండలంలోని అమ్మనబోలు గ్రామంలో ఆరుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్, ఎంబ్రైడింగ్ శిక్షణ కేంద్రాన్ని ఆ ఫౌండేషన్ చైర్మన్ ఆరుట్ల సుశీలదేవి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 3నెలల పాటు గ్రామంలో 50మంది మహిళలకు టైలరింగ్, ఎంబ్రైడింగ్ కోర్సు నేర్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ సిరిపురం నర్మద, క్యాసగల్ల నరేందర్, బీస కృష్ణంరాజుగౌడ్, నాయిని రామచంద్రారెడ్డి, భైరపాక స్వామి, సైరెడ్డి నర్సిరెడ్డి ఉన్నారు.

వృద్ధులకు చేతికర్రల పంపిణీ

ఆత్మకూరు(ఎం) : మండలంలోని పుల్లాయిగూడెంలో ఆరుట్ల కమలాదేవి-రామచంద్రారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు చేతికర్రలను ఆ ఫౌండేషన్ చైర్మన్ ఆరుట్ల సుశీలాదేవి ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బత్తిని యాదగిరి, ముత్యాలు, వెంకటేషం, నాయకులు వెంకటేషం, లక్ష్మిఅంతిరెడ్డి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్, బీజేపీ రెండూ తోడు దొంగలే

బొమ్మలరామారం : బీఆర్‌ఎస్, బీజేపీ రెండూ తోడు దొంగలేనని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని తిమ్మాపూర్‌లో ఎస్సీ కాలనీలో ఆదివారం రాత్రి నిర్వహించిన పల్లె నిద్ర కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఏక కాలంలో రుణమాఫీ చేయకుండా, దళితులకు దళిత బంధు, పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు, ఇవ్వకుండా బీసీ బంధు, గృహలక్ష్మి, మైనార్టీబంధులాంటి పథకాలతో ప్రజలను మభ్యపెడుతున్నాడని విమర్శించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పిట్టల దొర మాటలతో మరోసారి ప్రజలను మోస పూరిత హామీలతో మరోసారి ప్రజల వద్దకు వస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లేష్, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు దనవాత్ సునీత, నాయకులు మోకు మధు సూధన్ రెడ్డి, ఎంపీటీసీలు హేమంత్ రెడ్డి, తిరుమల కవితా వెంకటేష్ గౌడ్,ఈదమ్మ , ఆగం రెడ్డి, యావపూర్ రాజు నాయక్, నాశమైన వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి శ్రీకాంత్, నందు గౌడ్, మోహన్ నాయక్, నర్సింహ్మా నాయక్, బల్‌రామ్ పాల్గొన్నారు.



పల్లె నిద్రలో మాట్లాడుతున్న బీర్ల అయిలయ్య

బీఆర్‌ఎస్‌ను గద్దె దించితేనే సమస్యలు పరిష్కారం

చౌటుప్పల్ : రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించితేనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని రెడ్డిబావి గ్రామానికి చెందిన పలువురు కృష్ణారెడ్డి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. సీఎం కేసీఆర్‌కు అధికారమే తప్పితే ప్రజా సంక్షేమం పట్టదన్నారు. ఎన్నికల కోసం ప్రభుత్వ ఆస్తులు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, మున్సిపల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహ్మా, బోయ దేవేందర్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు వెంకట్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శేఖర్, నాయకులు రమేష్, నర్సింహ్మా, మహేష్, వెంకటేష్, ఉన్నారు.



చలమల్ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న పలువురు యువకులు

శంఖారావం సభను విజయవంతం చేయాలి



సభకు ఆహ్వానిస్తున్న మహిళా నాయకులు

మోత్కూరు: హైదరాబాద్ సరూర్‌నగర్‌లో వచ్చే నెల 3న నిర్వహించనున్న పద్మశాలి రాజకీయ శంఖారావం బహిరంగ సభను విజయవంతం చేయాలని అఖిల భారత పద్మశాలి సంఘం మహిళా విభాగం జిల్లా సహాయ కార్యదర్శి ఉషారాణి కోరారు. ఆదివారం పద్మశాలి శంఖారావం సభ పోస్టర్లను, ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించి కులబాంధవులు అందరికీ ఇంటింటికి తిరుగుతూ మహిళలకు బొట్టు పెట్టి సభకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరుణ, కార్యదర్శి జ్యోతి, ప్రచార కార్యదర్శి సుజాత, భిక్షపతి, యాదగిరి, ప్రధాన కార్యదర్శి జిల్లా రవీందర్, రహీంఖాన్‌పేట సత్యనారాయణ, నాయకులు లక్ష్మయ్య, యాదగిరి, యాదగిరి, రాజు, చంద్రమౌళి, రమ, కిష్టమ్మ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మకూరు(ఎం) : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు



యాదగిరిగుట్టలో..

యాదగిరిగుట్ట : పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2009-10 సంవత్సరంలో పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని స్థానిక లక్ష్మీనరసింహా గార్డెన్స్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించుకోని, నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాటి ప్రధానోపాధ్యాయులు భాస్కర్, ఉపాధ్యాయులు హరినాథ్‌రెడ్డి, సబేరబేగం, వెంకటయ్య, మంజుల, విద్యార్థులు భాస్కర్, శ్రీకాంత్, నర్సింగ్, కిరణ్, నగేష్, శివ వేణు, మానస, సునిత, రమాదేవి, నజరినా, నాగమణి తదితరులున్నారు.

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని హరి విద్యాలయం పాఠశాలకు చెందిన 2003-2004 ఎస్ఎస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం స్థానిక జీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. వారి బాగోగులను ఒకరినొకరు తెలుపుకున్నారు. ఆనాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి, మధన్ మోహన్, నర్సయ్య, చిట్టిబాబు, పూర్వ విద్యార్థులు మురారిశెట్టి అనిల్, సంతు, అశోక్, వెంకన్న, గౌరు వెంకన్న, ఉప్పలేష్, నాగరాజు, మల్లేష్, జగన్, రవీందర్, శేఖర్, ప్రసాద్, గణేష్, హరిప్రసాద్, సుధాకర్, ధనలక్ష్మి, మమత, యాకమ్మ, గీత తదితరులు పాల్గొన్నారు.



మోత్కూరు : సమ్మేళనంలో పాల్గొన్న హరి విద్యాలయం పూర్వ విద్యార్థులు

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలోని జేఏఎస్ పంక్షన్ హాల్‌లో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1992-93 పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. చదువుకున్న పాఠశాల అభివృద్ధికి కృషి చేద్దామని తీర్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులైన ఆత్మకూరు(ఎం) సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఎన్నారై శ్రీకాంత్‌రెడ్డి, సత్యనారాయణ, భిక్షపతి, గాయత్రి, కృష్ణవేణి, పద్మావతి, సంగీత, పద్మ, సరిత, శారద, సక్కుబాయి పాల్గొన్నారు.

శిథిలావస్థకు చేరిన బ్రిడ్జి పరిశీలన

గుండాల : గుండాల-నూనెగూడెం గ్రామాల బిక్కేరు వాగుపై శిథిలావస్థకు చేరుకున్న బ్రిడ్జిని కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలకు బ్రిడ్జి కూలి పోవడంతో రెండు గ్రామాలకు రాకపోకలు నిలిచి పోవడంతో ఇరు గ్రామాల ప్రజలు పలుమార్లు ధర్నాలు, రాస్తారోకోలు చేసినప్పటికీ సంబంధిత అధికారులు స్పందించలేదన్నారు. త్వరలోనే తన సొంత నిధులతో బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దెపురం పరశురాములు, నవీన్, కనకారెడ్డి, రమేష్, అనిల్‌రెడ్డి, రాజశేఖరరెడ్డి, రాజు తదితరులున్నారు.

దళిత, గిరిజనుల అభివృద్ధికి పాటు పడింది కాంగ్రెస్సే

మోత్కూరు : దళిత, గిరిజనుల అభివృద్ధి పాటుపడింది కాంగ్రెస్ పార్టీనేనని యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మందుల సురేష్ అన్నారు. ఆదివారం మోత్కూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 12 అంశాల్ని కూలంకుశంగా చర్చించి సాధ్యమయ్యేటటు వంటి అంశాల్ని డిక్లరేషన్‌లో పొందు పరచడం గొప్ప విషయమన్నారు. ఎస్సీ, ఎస్టీలకు చేరొక మూడు కార్పొరేషన్లు, ప్రైవేట్ యూనివర్శిటీల్లో రిజర్వేషన్లు కల్పిస్తామనడం, అసైన్డ్ భూములకు సర్వ హక్కులు కల్పిస్తూ పట్టాలిస్తామని తెలిపారు. జనాభా ప్రాతిపదికన 18 శాతం ఎస్సీలకు, 12 శాతం ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని తెలిపారు. దళిత బంధులో 12 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తామని చెప్పడం గొప్ప విశేషమన్నారు. రాబోయే ఎన్నికల్లో దళితులు, గిరిజనులకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలబడి అధికారంలోకి రావడం కోసం కృషి చేయాలన్నారు.

చేవేళ్ల డిక్లరేషన్ పత్రాలు ఆవిష్కరణ

భువనగిరిటౌన్ : ఈ నెల 26వ తేదీన చేవేళ్లలో దళిత డిక్లరేషన్ పత్రాలను ఆదివారం భువనగిరి పట్టణంలోని వినాయచౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రాహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ విభాగం జిల్లా చైర్మన్ హరిప్రసాద నాయకులు ప్రమోద్‌కుమార్, శ్రీరాములు, రఘుబాబు, రఫియోద్దీన్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

→ కఠిన చర్యలు తీసుకోవాలి

భువనగిరిటౌన్ : జిల్లాలో కొనసాగుతున్న కల్తీ పాల వ్యాపారంపై కఠిన చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అతహర్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గతంలో జిల్లాలోని పోచంపల్లి, బీబీనగర్ మండలాల్లో పలుచోట్లా కల్తీ పాలు తయారుచేస్తూ పట్టుపడినట్లు తెలిపారు.

→ బీసీ బంధు పథకాన్ని ప్రకటించాలి

ఆలేరురూరల్ : రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బీసీ బంధు పథకాన్ని ప్రవేశపెట్టాలని బీసీ సంక్షేమ సంఘం ఆలేరు నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కమ్మంపల్లి శ్రీరాములు డిమాండ్ చేశారు. ఆదివారం ఆలేరులో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలను నిర్లక్ష్యం చేస్తుందని, బీసీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నదని విమర్శించారు.

→ డిగ్రీ కళాశాల హామీని నిలబెట్టుకోవాలి

చౌటుప్పల్ : చౌటుప్పల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు హామీని సీఎం కేసీఆర్ నిలబెట్టుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమాలు నిర్వహిస్తామని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు తెలిపారు. పట్టణ కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కార్య క్రమంలో శివకుమార్, శివ, దాసరి ప్రకాష్, మధు, విక్రమ్ ఉన్నారు.

→ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ కమిటీ ఎన్నిక

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని గౌస్‌కొండ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అధ్యక్షుడిగా గూడూరు గోపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా మునుకుంట్ల నరేశ్‌గౌడ్, ప్రధానకార్యదర్శిగా మద్ది తశ్వన్‌రెడ్డి, సహాయకార్యదర్శిగా వంగూరి రవి, కోశాధికారిగా బాలమైసి రాజు, కార్యవర్గ సభ్యులుగా కాసుల పాండుగౌడ్, మద్ది రహణ్యారెడ్డి, చెక్క నరేష్, శ్రవణ్, నాగేశ్ ఎన్నికయ్యారు.

→‘ఆలేరు గడ్డపై అయిలయ్య గెలుపు ఖాయం’

గుండాల : ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు బీర్ల అయిలయ్య గెలుపు ఖాయమని ఎస్సీ సెల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పలపల్లి సోమన్న అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కరోనా కాలంలో బడుగు, బలహీన వర్గాల కోసం బీర్లా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సరుకులు అందించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు.

→ హాకీ టోర్నమెంట్

భువనగిరి : జాతీయ క్రీడా దినోత్సవాన్ని సందర్భంగా ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భువనగిరి హాకీ అకాడమీ ఆధ్వర్యంలో మేజర్ ధ్యాన్ చంద్ హాకీ టవర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కన్వీనర్ నాగారం అంజయ్య హాజరై మాట్లాడారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంచుకొండ ఫౌండేషన్ ఇన్‌చార్జ్ శ్రావణ్, ఓవైసీ ఖాద్రీ పాల్గొన్నారు.

పోచంపల్లిలో 40,960 మంది ఓటర్లు

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లి మండలం లో 40,960 మంది ఓటర్లు ఉన్నారని తహసీల్దార్ వీరబాయి తెలిపారు. ఆదివారం మండల వ్యాప్తంగా అన్ని బూత్‌లలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. కాగా పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వయోజనులైన యువత నుంచి కొత్తగా దరఖాస్తులను స్వీకరించారు. ఇప్పటికే డ్రాఫ్ట్ ఓటరు జాబితాను పబ్లిష్ చేశామని, ఓటరు జాబితాలో తమ పేర్లు లేకుండా తిరిగి వెంటనే బీఎల్‌ఓల వద్ద నమోదు చేసుకోవాలన్నారు.

అర్హులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

రాజాపేట : 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదుచేసుకోవాలని తహసీల్దార్ ఎం దామోదర్ అన్నారు. ఆదివారం ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త పునరీక్షణ కార్యక్రమంలో భాగంగా బీఎల్ఓలకు కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా 1 అక్టోబర్ 2023 నాటికి 18 ఏళ్లు నిండిన వారి నుండి ఓటరు నమోదు కోసం దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమేష్, బీఎల్ఓలు భాగ్యలక్ష్మి, భారతి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుల కుటుంబాలకు ఆర్థిక సాయం



రాజాపేట : ఆర్థిక సాయం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు



రామన్నపేట : ఆర్థిక సాయం అందజేస్తున్న స్నేహితులు

రామన్నపేట : ఆపదలో ఉన్న స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించి తమ ఔదర్యాన్ని చాటుకున్నారు చిన్ననాటి బాల్యమిత్రులు మండలంలోని శోభనాద్రిపురం గ్రామానికి చెందిన సాల్వేరు రాజేశ్వర్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. అతడి కుటుంబం దీనస్థితిని తెలుసుకున్న రామన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 1989-90 పదో తరగతి పూర్వవిద్యార్థులు, శోభనాద్రిపురం ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన ఏడో తరగతి బ్యాచ్ విద్యార్థులు కలిసి రూ 57,500ల ఆర్థిక సాయం ఆదివారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో రమేష్, శ్రీధర్, రాములు, నర్సింహాచారి, శ్రీనివాస్, సురేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, గంగయ్య, వీరేశం, ముత్యాలు, భాషా,లాయక్‌అలీ, నర్సింహ, లక్ష్మణ్, రమేష్, హరికిషన్, శ్రీను, విజయభాస్కర్, లింగయ్య, స్వామి, జగన్, క్రిష్టారావు, వెంకటేశం

రాజాపేట : మండల కేంద్రానికి చెందిన బిర్రు శ్యాంసుందర్ కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అదేవిధంగా గట్టు సిద్దేశ్వర్ ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడని తోటి మిత్రులు వారికి ఆదివారం తమవంతు చేయూతనందించారు. ఈ సందర్భంగా రాజాపేట ఉన్నత పాఠశాలకు చెందిన 2000 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థులు శ్యాంసుందర్‌కు, గట్టు సిద్దేశ్వర్లకు చెరో రూ.10వేల చొప్పున మొత్తం రూ. 20వేలు ఆర్థికసాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సందిల భాస్కర్ గౌడ్, జెన్నపల్లి బాల్‌రాజురెడ్డి, ఐరేని నర్సింహులు, కర్రె స్వామి, ఎర్ర బాబు, పొట్టబత్తిని అమరెందర్‌లు పాల్గొన్నారు.

మృతుల కుటుంబానికి ఆర్థిక సాయం

బొమ్మలరామారం : మండలంలోని హాజీపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ శంకర్ నాయక్ ఇటీవల అనారోగ్యానికి గురై మృతిచెందాడు. శంకర్ నాయక్ స్నేహితులైన బొమ్మలరామారం హైస్కూల్ 1996-97బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం బాధిత కుటుంబానికి రూ.50వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్యామ్ సుందర్ రెడ్డి, జంగయ్య, సుదర్శన్, మహేందర్, వెంకటేష్, బాల్‌రాజ్, పోచయ్య, మల్లాగౌడ్, మధుసూదన్, శరత్ బాబు, క్రిష్ణ, సంజీవ, సత్యనారయణ, నర్సింహులు, లక్ష్మి ప్రసాద్, జనార్ధన్, జూపల్లి వెంకటేష్, ప్రమీల, ప్రభావతి, వీణా, నిరుపమ, మహేశ్వరి, జ్యోతి, సుధారాణి పాల్గొన్నారు.



బొమ్మలరామారం : శంకర్ నాయక్ కుటుంబానికి చెక్కు అందజేస్తున్న స్నేహితులు

వలిగొండ : మండలములోని ప్రొద్దటూరులో ఇటీవల అనారోగ్యానికి గురై మృతిచెందిన చింతల బుచ్చయ్య కుటుంబసభ్యులను మండలంలోని ఎలిమినేటి జంగారెడ్డి ఫౌండేషన్ సభ్యులు పరామర్శించించి రూ.10వేల ఆర్థిక సాయం మృతుడి కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు. అలాగే సంగెం గ్రామంలో శనివారం అనారోగ్యంతో దుబ్బ నర్సింహ మృతిచెందడంతో వారికి అదే గ్రామానికి చెందిన బాల నర్సింహా రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాడూరి యాదగిరి, బాల రాజు, బాలయ్య, వెంకటేష్, రవి, నాగార్జున పాల్గొన్నారు.